నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 20.4.2025 | హైదరాబాద్ HYDERABAD | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 315 ‖ వెల (Price) రూ.8.00 | పేజీలు: 8+10+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 8+10+4+ 32 Pages SUNDAY supplement | PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD www.ntnews.com /ntdailyonline

25 BRS కౌంట్‌డౌన్ 7




## రాత చెరిపి.. రోత పని!

'కేసీఆర్ ఆనవాళ్లను లేకుండ చేస్తం' అని ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఇదిగో ఇక్కడ బీఆర్ఎస్ వాల్ రైటింగ్‌లను చెరిపే పనిలో పడ్డరు. ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలన్న పిలుపుతో బీఆర్ఎస్ ఊరూరా వాల్‌రైటింగ్ చేయిస్తున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ సమీపంలో హైవే పక్కన కల్వర్టుకు బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ రైటింగ్‌ను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పేరిట రాయించగా కాంగ్రెస్ నాయకులు దానిపై వైట్ పెయింట్ వేయించారు. పైగా ఉచిత బస్సు పథకం ప్రచార రాతలు రాసి తమ అక్కసు వెళ్లగక్కారు. అటుగా వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దాన్ని చూసి కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. తమ సహనాన్ని పరీక్షించొద్దని ఆగ్రహం వ్యక్తంచేశారు. – జయశంకర్ భూపాలపల్లి

# ఎగరాలి జెండా .. కదలాలి దండు

తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండానే...



"కాంగ్రెస్‌పై పెరుగుతున్న వ్యతిరేకతను చూసి బీజేపీ నాయకులు సందట్లో సడేమియా తరహాలో ఆశపడుతున్నరు. ఇక అధికారం తమదేనని కలలు గంటున్నరు. ప్రజలు అన్నీ గమనిస్తున్నరు. ప్రజల గొంతుకగా పోరాడుతున్న బీఆర్ఎస్ వైపే ఉంటరు. ఇందులో ఏ అనుమానంలేదు. మళ్లీ తెలంగాణ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ తుఫాను వేగంతో అధికారంలోకి వస్తది.

-కేటీఆర్

### 27న ఇంటిపార్టీ పండుగకు బస్సుల్లో బయలెళ్లాలె

- సమయానికి సభా ప్రాంగణానికి చేరుకోవాలె
- కనీవినీ ఎరుగని విధంగా విజయవంతం చేయాలె
- అనుమానం వద్దు.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తుఫాను వేగంతో అధికారంలోకి వస్తం : కేటీఆర్
- సనత్‌నగర్ నేతలతో సభ సన్నాహక సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 19 (నమస్తేతెలంగాణ) : 'ఊరూరా.. వాడవాడలా గులాబీ జెండాలు ఎగరేసి హోరుగా నినదిస్తూ.. దిక్కులదిరేలా జై కొడుతూ ఈ నెల 27న ఇంటిపార్టీ ఆవిర్భావ సభకు దండులా కదంతొక్కాలె' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎక్కడైనా జెండా గద్దెలు లేకుంటే నిర్మించుకోవాలని, మరమ్మతులుంటే చేయించుకోవాలని సూచించారు. బస్సుల్లో బయలుదేరి సమయానికి సభా ప్రాంగణానికి చేరుకోవాలని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, 3వ పేజీలో

### మూసీ ముసుగు.. అవినీతి మురుగు

- గ్యారెంటీలకు నిధుల్లేవంటూనే మూసీకి 1.50 లక్షల కోట్లు పెడుతామని గప్పాలు
- పునరుద్ధరణతో మురిసే రైతులెందరు?
- సుందరీకరణతో వచ్చే ఉద్యోగాలెన్ని?
- హైడ్రా పేరిట రేవంత్ సర్కార్ అరాచకం
- కోర్టు సెలవుల్లో బడుగులపై ప్రతాపం
- సర్కారు తీరుతో అన్నిరంగాలు కుదేలు
- హెచ్‌సీయూ భూముల్లో అనేక అక్రమాలు
- అయినా పట్టించుకోని మోదీ సర్కారు
- ప్రధాని మోదీతో మైత్రితోనే నేషనల్ హెరాల్డ్ స్కాంపై రేవంత్‌రెడ్డి మౌనం 2
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



# అది విధ్వంసమే!

- అభివృద్ధి చేస్తామని నాశనం చేస్తున్న సర్కార్
- అటవీ సంపదపై దాడిని ఇకనైనా ఆపేయాలి
- సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలి
- కంచ గచ్చిబౌలిలో అడవిని పునరుద్ధరించాలి

**67 మంది విశ్రాంత సివిల్ సర్వెంట్ల బహిరంగ లేఖ**

*సంతకం చేసిన వారిలో ప్రధాని మాజీ సలహాదారు, మాజీ డీజీపీ, మాజీ హోం సెక్రటరీ, ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికారులు*

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): కంచ గచ్చిబౌలి భూముల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సృష్టించిన విధ్వంసాన్ని తప్పు పడుతూ విశ్రాంత సివిల్ సర్వీసెస్ అధికారులు తమ గళం విప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పనిచేసిన తామంతా రాజ్యాంగ ఉల్లంఘనలకు వ్యతిరేకంగా ఐక్యమయ్యామని పేర్కొంటూ కంచ గచ్చిబౌలిలోని అడవిని ధ్వంసం చేయడంపై ఒక బహిరంగ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ 2024లో జరిగిన ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మ్యానిఫెస్టోలో పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, వృక్షాలు, జంతుజాలాన్ని కాపాడుతామని వాగ్దానం చేసి, అందుకు విరుద్ధంగా కంచ గచ్చిబౌలిలోని 100 ఎకరాల అటవీ ప్రాంతాన్ని బుల్డోజర్లు ఉపయోగించి నేలమట్టం చేసిందని మండిపడ్డారు. భారత ప్రధానికి మాజీ సలహాదారు టీకే నాయర్, కేంద్ర హోం శాఖ మాజీ కార్యదర్శి జీకే పిళ్లై, మాజీ జాతీయ భద్రతా సలహాదారు విజయలతా రెడ్డి, పంజాబ్ 6వ పేజీలో

### రేవంత్ పర్యావరణ ప్రవచనం

- కాలుష్యం భారీగా పెరిగి ఢిల్లీ నగరమే స్తంభించిపోయింది
- హైదరాబాద్‌లో కాలుష్యాన్ని కూడా అలాగే వదిలేద్దామా?
- ఢిల్లీ నుంచి గుణపాఠం నేర్చుకోకపోతే ప్రకృతి క్షమిస్తుందా?
- జపాన్ తెలుగు సమాఖ్య ఆత్మీయ సమావేశంలో రేవంత్ 6

### ఆ 2 వేల మందికీ నోటీసులిస్తారా?

- వారందరిపైనా ఇలాంటి చర్యలే తీసుకుంటున్నారా?
- లేకపోతే కొందరినే టార్గెట్ చేశారని అనుకోవాలా? 6
- గచ్చిబౌలి పోలీసులకు ఐఏఎస్ స్మితాసబర్వాల్ ప్రశ్నలు

### భట్టి చెప్పినవి వట్టి మాటలే!

- హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు కొట్టేస్తామని ప్రకటన
- రెండు వారాలు దాటినా పోలీసులకు అందని ఆదేశాలు 6
- అక్రమ కేసులు వెంటనే కొట్టేయాలని విద్యార్థుల డిమాండ్

● ఆఖరి తడి కోసం ఆందోళన..

### ఇటు నీళ్లివ్వరు.. అటు ధాన్యం కొనరు



చివరి దశలో ఉన్న పంటలను కాపాడుకునేందుకు రైతులు రోడ్డెక్కారు. ప్రభుత్వం సాగునీరు అందించి పంటను బతికించాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా జూలపల్లిలో శనివారం ఆందోళనకు దిగారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి జూలపల్లి, కుమ్మరికుంట, వడ్కాపూర్, పెద్దాపూర్ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన రైతులు మూకుమ్మడిగా తహసీల్దార్ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లి పెద్దపెట్టున నినాదాలు చేస్తూ అక్కడే బైఠాయించారు. ఎస్సారెస్పీ డీ-83, 86వ ప్రధాన కాల్వల నుంచి వచ్చే సాగునీటిని ఇటీవల నిలిపివేశారని, కోతకొచ్చే దశలో నీటిని ఆపేస్తే ఎలాగని మండిపడ్డారు. తాము ఆలస్యంగా పంట వేశామని మరో వారం పాటు సాగునీరు విడుదల చేయాలని పట్టుబట్టారు. చివరికి పోలీసులు వచ్చి వారిని బలవంతంగా పంపించివేశారు.

*-జూలపల్లి, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ)*

● వడ్లు పారబోసి నిరసన..



ఆరుగాలం కష్టపడి వరి పండించి నెల కింద కోతలు కోసినా ప్రభుత్వం ఇంకా వడ్లు కొనడం లేదని రైతులు కన్నెర్ర జేశారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దగూడెం తండాకు చెందిన వంద మంది కర్షకులు వనపర్తి-పెబ్బేరు ప్రధాన రహదారిపై బైఠాయించారు. రోడ్డుకు అడ్డంగా ముండ్ల కంప వేసి.. ధాన్యం పోసి అక్కడే పడుకొని నిరసన తెలిపారు. సెంటర్లకు వడ్లు తెచ్చినా కొనడం లేదని, ఒక్కరోజు మొక్కుబడిగా 140 సంచులు తూకం వేసి నిలిపివేశారని ఆవేదన వ్యక్తంచేశారు. మిల్లర్లు ధాన్యం బాగాలేదని సాకులు చెప్తూ తరుగు పేరిట దోపిడీ చేస్తున్నారని వాపోయారు. 40 కిలోల సంచికి 1300 గ్రాముల తరుగు తీస్తున్నారని, ఇంకా ఎక్కువ తరుగు తీస్తామంటే ఎలా అని మండిపడ్డారు. దాదాపు గంటన్నర సేపు ధర్నాతో భారీగా ట్రాఫిక్ జామ్ కాగా పోలీసులు వచ్చి సర్దిచెప్పి ఆందోళన విరమింపజేశారు.

*- వనపర్తి, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ)*

# కష్టాల్లో రైతులు.. సంబురంలో సర్కారు!

- కష్టాలు పట్టించుకోకుండా రైతు మహోత్సవం
- 21-23 వరకు నిజామాబాద్‌లో నిర్వహణ
- ప్రభుత్వ తీరుపై అన్నదాతల మండిపాటు
- కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనే దిక్కు లేదు
- రైతుభరోసా అందలేదు.. రుణమాఫీ పూర్తికాలే
- మరెందుకు ఈ ఉత్సవాలంటూ సూటి ప్రశ్నలు

హైదరాబాద్, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): పెట్టుబడి సాయం రానేలేదు.. రుణమాఫీ పూర్తి కాకనేపాయె.. కొనుగోలు కేంద్రాల్లో రైతుల వడ్లు కొనే దిక్కులేదు.. వర్షాలతో పంటలు నష్టపోతుంటే ఓదార్చే తీరిక లేదు.. మొన్నటి దాకా సాగు నీళ్లు లేక పొలంలోనే పంటలు ఎండిపోగా.. ఇక పండిన ఆ కొద్ది పంటను అమ్ముకుందామని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే.. కాలంగాని 6వ పేజీలో


హర్ష్‌గుప్తా


బనిబ్రత మాజీ


వావిలాల అజయ్‌రెడ్డి

# జేఈఈ టాపర్లలో ముగ్గురు మనోళ్లే..

- 24 మందికి నూటికి నూరు శాతం మార్కులు
- టాపర్స్‌లో ఇద్దరు బాలికలకు మాత్రమే చోటు
- 110 మంది ఫలితాలను నిలిపివేసిన ఎన్టీఏ
- అడ్వాన్స్‌డ్ అర్హతకు పర్సంటైల్ కటాఫ్స్ ప్రకటన
- అడ్వాన్స్‌డ్ పరీక్షకు 23 నుంచి దరఖాస్తులు
- మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష

న్యూఢిల్లీ/ హైదరాబాద్, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ) : జేఈఈ మెయిన్ ఫలితాల్లో మనోళ్లు సత్తా చాటారు. టాపర్లలో ముగ్గురు తెలంగాణకు చెందిన వారు ఉన్నారు. హర్ష్‌గుప్తా, వావిలాల అజయ్‌రెడ్డి, బనిబ్రత మాజీ 300కు 300 మార్కులతో సత్తాచాటారు. మొత్తంగా 24 మందికి 100 పర్సంటైల్ రాగా, వారిలో ముగ్గురు తెలంగాణకు చెందిన విద్యార్థులు ఉండటం గమనార్హం. జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ 2025 పేపర్-1 (బీఈ/బీటెక్) ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) శనివారం విడుదల చేసింది. టాపర్స్‌లో ఇద్దరు బాలికలు ఉన్నారు. ఒకరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుత్తికొండ సాయిమనోజ్ఞ, మరొకరు పశ్చిమ బెంగాల్‌కు చెందిన దేవదత్త మాఝీ. నూటికి 100 శాతం మార్కులు సాధించిన 24 మందిలో ఏడుగురు రాజస్థాన్‌కు చెందినవారు ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర(4), తెలంగాణ(3), ఉత్తరప్రదేశ్(3), పశ్చిమ బెంగాల్(2) ఉన్నాయి. గుజరాత్, ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు ఒక్కొక్కరు ఉన్నారు. ఈ ఏడాది జేఈఈ మెయిన్‌ను జనవరి, ఏప్రిల్ నెలల్లో రెండు సెషన్స్‌లో నిర్వహించారు. జనవరి సెషన్‌కు 13,11,544 మంది నమోదు 7వ పేజీలో

# ఎములాడ రాజన్నా 13.5 కోట్లు కట్టు!

### రాజరాజేశ్వరాలయం, వేములవాడ మున్సిపాలిటీ మధ్య ఆస్తిపన్ను యుద్ధం

- రూ.6 కోట్ల అసలుకు రూ.7.5 కోట్ల వడ్డీ కలిపి రూ.13.5 కోట్లు చెల్లించాలని బల్దియా నోటీసులు
- ఇన్నాళ్లు ఏం చేశారని ఆలయ అధికారుల ప్రశ్న

వేములవాడ, ఏప్రిల్ 19 : రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ పురపాలక సంఘం, రాజరాజేశ్వరాలయం మధ్య ఆస్తిపన్ను విషయంలో రగడ నడుస్తున్నది. వేములవాడ మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో ప్రతి ఏడాది రాజన్న ఆలయం నుంచి రూ.16 లక్షల గ్రాంట్ ఇచ్చేవారు. 2011లో మున్సిపాలిటీగా మారిన తర్వాత రాజన్న ఆలయ అనుబంధంగా ఉన్న వసతి గదుల సముదాయాలు, అద్దె దుకాణాలపై ఆస్తిపన్ను చెల్లించాలని అప్పటి పురపాలక శాఖ ఆదేశించింది. దీంతో 2020-21లో ఆలయానికి సంబంధించిన నందీశ్వర, లక్ష్మీగణపతి, పార్వతీపురం, శంకరపురం, రాజేశ్వరపురం, ధర్మశాలలతోపాటు స్వామివారికి అనుబంధంగా ఉన్న వాణిజ్య దుకాణాలకు సంబంధించి మున్సిపల్ అధికారులు అసెస్మెంట్ చేశారు. ఇక ప్రతి ఏడాది రూ.1.9 కోట్ల 2వ పేజీలో





# ఉపాధి నిధుల్లో గోల్‌మాల్

**25 కోట్లు పక్క దారి**

- మెదక్‌లో 2.34 కోట్లు, వికారాబాద్ జిల్లాలో 2 కోట్లు దుర్వినియోగం
- మొత్తంలో రికవరీ రూ.6.22 లక్షలే
- 2024-25 ఆర్థిక సంవత్సరం యాక్షన్ టేకెన్ రిపోర్టులో వెల్లడి
- ఉపాధి హామీ పథకం అమలులో అక్రమాలపై 3.12 లక్షల ఫిర్యాదులు
- పరిష్కారమైనవి 5,837 మాత్రమే

2

# ఒక్క హామీ నెరవేర్చారా?



- ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి? ఏడాదిన్నర పాలనలో చేసిందేంటి?
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను నిలదీసిన టీఏపీటీయూ నాయకులు
- గిగ్ ముసాయిదాపై కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఆగ్రహం

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): కార్మికులకు ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా? అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆ పార్టీ అనుబంధ కార్మిక సంఘం టీఏపీటీయూ నేతలు నిలదీశారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సాయం చేస్తామని, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ట్రాన్స్‌పోర్ట్ యాప్ తీసుకొస్తామని మ్యానిఫెస్టోలో చెప్పి, అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రూపొందించిన గిగ్ ముసాయిదా బిల్లును వ్యతిరేకిస్తూ టీఏపీటీయూ ఈ నెల 22న ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేపట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో శనివారం గాంధీభవన్‌లో యూనియన్ నేతలతో మహేశ్‌కుమార్‌గౌడ్ చర్చలు జరిపారు. ఈ సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్‌కు చేదు అనుభవం ఎదురైంది. "మన పార్టీ అనుబంధ సంఘమైన మీరే ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తే ఎట్లా?'' అని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు. ఆగ్రహించిన యూనియన్ నేతలు.. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోను మహేశ్‌కుమార్‌గౌడ్ టేబుల్ మీద పెట్టి, "ఇదిగో ఒక్కసారి ఇందులో ఏముందో 2వ పేజీలో

# ఆటోడ్రైవర్ ఆత్మహత్యాయత్నం

- గాంధీలో చికిత్స..పరిస్థితి విషమం
- డ్రైవర్ల చావులకు కాంగ్రెస్సే కారణం
- రాష్ట్ర ఆటో యూనియన్ నేత వేముల మారయ్య మండిపాటు

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 19 ( నమస్తే తెలంగాణ ): కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో చీకట్లు అలుముకున్నాయి. గిరాకీ లేకపోవడంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 102 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే తూప్రాన్‌కు చెందిన ఆటో డ్రైవర్ గజ్జల బాబు(30) గిరాకీలు 2వ పేజీలో

# ఆదాయానికి అడ్డదారులా?



- మద్యం ధరల పెంపునకు సర్కార్ కసరత్తు.. 604 బ్రాండ్లు తెచ్చే యోచన
- టెట్రా ప్యాక్‌తో పిల్లలపై ప్రభావం.. ఏరులై పారనున్న నకిలీ మద్యం
- రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి.. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

2